**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 29, 2019.**

జిల్లాలో మైనింగ్ అక్రమాల పై కఠిన చర్యలు.

మైనింగ్ ఆక్రమణలు అరికట్టడానికి వినూత్న చర్యలు.

మైనింగ్ ఏజెన్సీలు ఇయండి రూపం లో నగదు జమ చేయాలి.

రామేశంపేట మైనింగ్ భూముల్లో మొక్కలు నాటిన కలక్టరు డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ లక్ష్మీశ.

జిల్లాలో మైనింగ్ అక్రమణలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి చెప్పారు. గురువారంనాడు పెద్దాపురం మండలం రామేశంపేటలో మైనింగ్ చేపట్టిన అసైన్డ్ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలక్టర్, జాయింట్ కలక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూమి లెవిలింగ్ పేరిట మైనింగ్ అక్రమాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటివి సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు మైనింగ్ శాఖ అధికారులు కూడా కఠినంగా వ్యవహరించాలని కలక్టరు ఆదేశించారు. భూమి లెవిలింగ్ పేరిట మైనింగ్ చేపట్టి, పరమితులకు మించి, మైనింగ్ చేపట్టడం మూలంగా లబ్దిదారులు నష్టపోవడంతో పాటు పర్యావరణానికి కూడా చేటుకలుగుతుందన్నారు. ఇక నుండి జిల్లాలో ఇచ్చే మైనింగ్ అనుమతులను నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మైనింగ్ అధికారులకు కలక్టర్ సూచించారు. మైనింగ్ అక్రమాలు జరిపి ఎస్.సి., ఎస్.టి. లబ్దిదారులకు నష్టం కలిగిస్తే వారిపై లబ్దిదారుల ద్వారా ఎస్.సి., ఎస్.టి. అత్యాచార చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దాపురం మండలం రామేశంపేటలో సర్వే నెం. 19లో 823 ఎకరాలను 1983-95ల మధ్య 534 మంది లబ్దిదారులకు 717 ఎకరాలు అస్సైన్డ్ చేయడం జరిగిందన్నారు. ఈ భూములను లబ్దిదారులు మైనింగ్ లీజ్ కు ఇచ్చారని, దీని ద్వారా లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చబడలేదన్నారు. అదే విధంగా సద్వినియోగం కాబడలేదన్నారు. ఈ భూముల్లో పరిమితికి మించి త్రవ్వకాలు జరిగినట్లు స్పష్టమవుతుందని, ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. లబ్దిదారులకు కేటాయించిన భూములను లెవెలింగ్ కోసం అనుమతులు కోరుతున్నారని, ఇటువంటి భూముల్లో ఇకనుండి మైనింగ్

చేయడానికి ఇయండి రూపంలో నగదు జమ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నగదును నిబంధనల మేరకు అవసరమైన పనులు చేపట్టిన తరువాత మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మైనింగ్ పనులను ఆపేదిలేదని, అభివృద్ధి కోసం వాటిని కొనసాగిస్తూ వీటిని క్రమబద్ధీకరిస్తామన్నారు. రామేశంపేటలోని మైనింగ్ భూముల్లో మామిడి,. జీడిమామిడి మొక్కలు నాటాలని కలక్టర్ లబ్దిదారులకు సూచించారు. వీటికి అవసరమైన ప్రోత్సాహకాలను ఎస్.సి. కార్పొరేషన్  మరియు ఉద్యావన శాఖల ద్వారా మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా ఈ భూములని సర్వే కూడా త్వరితగతిన చేపడతామని కలక్టర్ తెలిపారు. ఈ సందర్బంగా జాయింట్ కలక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తాత్కాలిక ప్రయోజనం ఆశించకుండా దీర్ఘ కాలిక అవసరాలను గుర్తించి, తమ భూములను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో భూములు ఇచ్చిందో ఆ లక్ష్యాలు నెరవేరే విధంగా లబ్దిదారులు ముందుకు రావాలన్నారు. త్వరలో భూములు సర్వే చేయించి, లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని జేసి తెలిపారు. ఈ క్వారీ భూముల్లో కలక్టర్, జయింట్ కలక్టర్లు స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధులతో కలిసి జీడిమామిడి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మైనింగ్ ఆసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, పెద్దాపురం ఆర్.డి.ఓ. మల్లిబాబు, పిడి,ఎపిఎంఐపి మోహన్ రావు, సమాచార శాఖ డిడి ఎం.ఫ్రాన్సిస్, హార్టీ కల్చర్ ఆఫీసర్ సుజాత, తదితరులు పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )